# గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు



**బూర్గంపహాడ్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో గత వారం రోజులుగా తెలంగాణ, ఆంధ్ర సరిహద్దుల్లో ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు చేస్తున్నారు. శుక్రవారం సరిహద్దు ప్రాంతాల్లో భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం బృందం దాడులు నిర్వహించి బెల్లం పానకం, సారా తయారీకి ఉపయోగించే సామాగ్రిని ధ్వంసం చేశారు. 30కి పైగా పానకం డ్రమ్ములు, గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎవరూ హానికరమైన గుడుంబాను సేవించవద్దని, సారా తయారీ, అమ్మకాలు జరిపిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్లు బాబు, వీరబాబు, సిబ్బంది వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## భద్రాద్రి కొత్తగూడెం


శనివారం | 9 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5


అన్నా చెల్లెలి అనుబంధం... జన్మజన్మలా సంబంధం... జాబిలమ్మకిది జన్మదినం... కోటి తారకల కోలాహలం...' అంటూ సోదర సోదరీమణుల బంధం గురించి గొప్పగా వర్ణించారు సినీ కవులు. మానవీయ సంబంధాలను పటిష్టం చేసేందుకు పరస్పర సోదర భావాన్ని పెంపొందించేందుకు చేసుకునే అపూర్వ వేడుకే..రక్షా బంధన్. ఆ పండుగ విశిష్టత ఏంటో చూద్దాం..! అన్నా-చెల్లెళ్లు, అక్కా-తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగే...రక్షా బంధన్. సోదర సోదరీమణుల బాంధవ్యం కలకాలం నిలవాలని ఈ పండుగను చేసుకుంటారు. అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్న తోడుగా జీవితాంతం ఉంటామని భరోసా ఇచ్చే పండుగ ఇది.

# బంధానికి... రక్ష..!

రక్షాబంధన్ పై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం

◆ టేకులపల్లి, ప్రజాజ్యోతి


2 లో..


- ఎన్నో పురాణ గాధలతో ముడిపడిన పండుగ
- అన్నదమ్ములు సుఖ సంతోషాలతో ఉండాలని చెప్పే విశిష్టత
- అక్క, చెల్లెల్లుకు అండగా ఉండేందుకు కట్టే రక్ష
- నేడు రక్షాబంధన్
- ఈ పండుగ విశిష్టత చరిత్ర ఏంటంటే..!





# ముగ్గురు మావోయిస్టులు అరెస్ట్

- అరెస్టు అయిన ఒక మావోయిస్టు పై రెండు లక్షల రివార్డ్

**చర్ల , ఆగష్టు 8(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలో సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో నక్సల్ నిర్మూలన ప్రచారం జరుగుతోంది.ఈ విషయంలో ఒక వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆధారంగా, జాగర్గుండ పోలీస్ సబ్–డివిజనల్ ఆఫీసర్ శ్రీ తోమేష్ వర్మ, జాగర్గుండ పోలీస్ స్టేషన్ నుండి జిల్లా దళం , సెకండ్ కమాండ్ ఆఫీసర్ ఎస్. తో కలిసి ముగ్గురు నక్సలైట్లను అరెస్టు చేశారు. 150 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ మార్గదర్శకత్వంలో, 150 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ క్యాంప్ టేకల్ గూడెం అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఆదిత్య కేశవ్


మిగతా 2 లో...


# వ్రత బాటలో భక్తి.. రాఖీలతో బంధం..



- వరలక్ష్మి వ్రతం – రాఖీ పండుగల ఉత్సాహంతో శ్రీ రాగా స్కూల్ లో రంగుల సందడి

**కొత్తగూడెం, ఆగస్ట్ 8, ప్రజాజ్యోతి :** మేదర బస్తీలోని శ్రీ రాగా ప్లే & హై స్కూల్ ప్రాంగణం శుక్రవారం పర్వదిన ఉత్సాహాన్ని తలపించింది. వరలక్ష్మీ వ్రతం, రక్షా బంధన్ పండుగలను శ్రద్ధగా, భక్తిశ్రద్ధలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి జరుపుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ వర ప్రసాద్, డైరెక్టర్ కవిత ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి వాయనాలు సమర్పించారు. ఉపాధ్యాయులు రాంబాబు, సర్వేశ్వరరావు,


మిగతా 2 లో...


# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పంచాయితీ.



- పట్టించుకోని అధికారులు. నిలిచిన నిర్మాణాలు.

**గుండాల ఆగస్ట్ 8, ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పంచాయితీ నడుస్తుంది 20 రోజులుగా ఇసుక లేక నిర్మాణ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు జులై 20వ తేదీన గుండాలకు చెందిన ఇసుక టాక్టర్లను గుండాల పోలీసులు పట్టుకొని కేసు నమోదు


మిగతా 2 లో...

## వ్రత బాటలో భక్తి.. రాఖీ లతో బంధం..!



(మొదటి పేజీ తరువాయి...)

సురేష్ కుమార్, రాజ్, భాలూ భువన, శోభారాణి తదితరులు వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పసిడి పిల్లలు చేతుల మీదుగా సొగసైన రాఖీలు కట్టి బంధుత్వాన్ని చాటారు. విద్యార్థులకు తీర్ధ ప్రసాదాలు, ఆశీర్వాదాలు అందించారు. పండుగల హర్షాతిరేకంతో స్కూల్ అంతటా సాంస్కృతిక వాతావరణం నెలకొంది. విద్యార్థులకు సంప్రదాయ విలువలను బోధిస్తూ, సాంస్కృతిక దృక్పథాన్ని పెంపొందించేలా స్కూల్ యాజమాన్యం నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పంచాయితీ.



(మొదటి పేజీ తరువాయి...)

చేసి సీజ్ చేశారు దీంతో నాటి నుంచి నేటి వరకు ఇసుక రవాణా లేక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పిల్లర్ గుంటలు వర్షానికి నీరు చారడం తో ఇసుక లేక ప్రజలు ఎదురుచూస్తున్నారు ఇసుక క్వారీ లేక పోవడంతో స్థానిక కిన్నెరసాని వాగు నుండి ఇంటి అవసరాల కోసం ఇసుకను తీసుకొస్తూ ఉంటారు ఇసుక క్వారీ లేకపోవడంతో ఫారెస్ట్ అధికారులు రెవిన్యూ అధికారులు పోలీసు అధికారులు ఎవరి కోపం వచ్చినా టాక్టర్ యజమానులు బలి అవుతున్నా మనీ టాక్టర్ యజమానులు వాపోతున్నారుగత నాలుగు రోజుల క్రితం ఫారెస్ట్ అధికారుల అవసరం కోసం ఇసుక తీసుకువస్తుండగా రెవిన్యూ అధికారులు అడ్డగించి టాక్టర్ నింపడంతో ఫారెస్ట్ అధికారులకు రెవిన్యూ అధికారులకు మధ్య వాగ్ వాదం చోటు చేసుకున్న సందర్భం జరిగింది అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## అన్నదానానికి రూ.లక్ష వితరణ



**భద్రాచలం, ఆగస్టు 8,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థా నంలో అన్నదానం నిమిత్తం భద్రాచలం రామాలయం సెంటర్ కు చెందిన ఉడతా రమేష్, అనురాధ దంపతులు శుక్రవారం రూ.1,00,116 విరాళంగా అందజే శారు. ఈ నగదును ఆలయ ఈవో రమాదేవికి అందజేశారు. అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు తీర్ధప్రసాదాలు నిర్వహించారు.

# బంధానికి రక్ష..!

**టేకులపల్లి, ఆగస్టు 07, ప్రజా జ్యోతి:** అన్నా చెల్లెలి అనుబంధం... జన్మజన్మలా సంబంధం... జాబిలమ్మకిది జన్మదినం...కోటి తారకల కోలాహలం...' అంటూ సోదర సోదరీమణుల బంధం గురించి గొప్పగా వర్ణించారు సినీ కవులు. మానవీయ సంబంధాలను పటిష్టం చేసేందుకు పరస్పర సోదర భావాన్ని పెంపొందించేందుకు చేసుకునే అపూర్వ వేడుకే..రక్షా బంధన్. ఆ పండుగ విశిష్టత ఏంటో చూద్దాం..! అన్నా-చెల్లెళ్లు, అక్కా-తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగే...రక్షా బంధన్. సోదర సోదరీమణుల బాంధవ్యం కలకాలం నిలవాలని ఈ పండుగను చేసుకుంటారు. అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్న తోడుగా జీవితాంతం ఉంటామని భరోసా ఇచ్చే పండుగ ఇది. దీనినే రాఖీ పండుగ, రాఖీ పౌర్ణమి అని..అదే విధంగా వివిధ ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా అంటారు. ఈ ఏడాది ఆగస్టు 09న ఈ రాఖీ పౌర్ణమి వచ్చింది.ప్రియమైన సోదరులకు ఏడాదంతా మంచి జరగాలని,సుఖ సంతోషాలతో జీవించాలని కోరకుంటూ అక్కా చెల్లెళ్లు అన్నాదమ్ములకు రాఖీ కడుతారు. కొంతమంది తండ్రకులకు కూడా రాఖీ కడతారు. అనంతరం సోదరుడు తమ తమ అక్కాచెల్లెళ్లకు కానుకలు, బహుమతులు ఇస్తారు.అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం.



రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.మతాలకు అతీతంగా రాఖీ పండుగను నిర్వహించుకుంటారు. ఎంతో దూరంలో ఉన్న అన్న లు, తమ్ముళ్లను కలిసేందుకు సోదరీమణులు పుట్టింటికి వెళ్తుంటారు. రాఖీ కట్టి తనకు ఎల్లవేళలా రక్షణగా ఉండాలని కోరుతారు. మేమున్నామంటూ సోదరులు అభయమిస్తుండటం ఈ పండుగ విశేషం. చీరలు, సారెలతో పాటు కానుకలు ఇస్తారు. విదేశాల్లో ఉన్నవారు సైతం కొరియర్ ద్వారా రాఖీ పంపుతారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు.

### రాఖీ కట్టే విధానం ...

రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు.ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి.అలాగే కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెట్టవచ్చు.కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడం ఆనవాయితి.రాఖీ కట్టే ముందు యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బద్నామి రక్ష మాచల మాచల" అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు.రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేయాలి.రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇస్తారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు.

### ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం...

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

### శ్రీ మహావిష్ణువు - బలి చక్రవర్తి...

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలి చక్రవర్తికి రక్షాబంధంకట్టి,తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది.

అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. ప్రాచీన గాథ యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల" భావం- ఓ రక్షాబంధమా! మహాబలవంతుడూ, రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరస్తున్నాను.

### మార్కెట్లో రకరకాలు రాఖీలు...

సరికొత్త డిజైన్లతో రాఖీలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి. గతంలో దారం తో చిన్న పువ్వులా ఉండే పత్తి రాఖీలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఎన్నో రకాలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి.వెండి రాఖీలు, లాకెట్లు, రుద్రాక్ష, గంధం, తులసి, రాజస్థాన్ జరీ, ముంబాయి డోరీలు, గణపతి, లక్ష్మీదేవి, కృష్ణ, ఓం, స్వస్తిక్ లతో కూడి న రాఖీలు, బ్రాస్ లెట్స్ ఫ్యాన్సీ రకాలు, స్టోన్ రాఖీలు, అమెరికన్ డైమండ్స్, ఉలన్ పగడం, ముత్యం, నోట్లతో చేసిన రాఖీలు కూడా మార్కెట్లో లభిస్తున్నాయి. రాఖీల విక్రయాల కోసం వ్యాపారులు ప్రత్యేకస్టోర్లు ఏర్పాటుచేశారు. ఒక్కో రాఖీ విలువ రూ.1 నుంచి రూ.ఒకలక్ష వరకు ఉంటున్నాయి.

## ముగ్గురు మావోయిస్టులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

150 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ , క్యాంప్ సిల్గర్ అసిస్టెంట్ కమాండెంట్ రాకేష్ శర్మలతో కలిసి సంయుక్తంగా ఎస్ హాకిప్ అలిగూడ గ్రామం, జోనాగూడ పరిసర ప్రాంతాలకు నక్సలైట్ నిందితుల కేసు అరెస్టు కోసం బయలుదేరారు. ఈ ఆపరేషన్ లో అలిగూడెం జోనగూడ గ్రామం నుండి జాగరగుండ పోలీస్ స్టేషన్ కు చెందిన కేసులో పరారీలో ఉన్న ముగ్గురు నక్సలైట్ లను అరెస్టు చేశారు . అరెస్ట్ అయిన మావోయిస్టులు సోడి నందు అలియాస్ భీమా (రూ. 2 లక్షల రివార్డుతో మిలీషియా కమాండర్ ), జాంగర్, మడ్కం పొడియా (మిలీషియా సభ్యుడు). అరెస్టయిన నక్సలైట్లు నిషేధిత నక్సలైట్ సంస్థలో పైన పేర్కొన్న పోస్టులలో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. నక్సలైట్ నిందితులందరూ జూన్ 23, 2024న జాగర్గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం గ్రామం సమీపంలో 201 కోబ్రా బెటాలియన్ ట్రక్కును ఐ ఈ డి అమర్చి పేల్చిన సంఘటనలో పాల్గొన్నట్లు అంగీకరించారు, ఇందులో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఈ సంఘటనలో ఉపయోగించిన ఒక బ్యాటరీని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి, నేర సంఖ్య 10/2024 సెక్షన్లు 302, 307, 147, 148, 149,427 IPC, 25, 27 ఆయుధ చట్టం, 4, 5 పేలుడు పదార్థాల చట్టం 38, 39, (1) (2) చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ (నివారణ) చట్టం 1967, 8(1) (3) (5) సి జి వి ఎస్ జె ఎస్ . ప్రజా ఆస్తి నష్ట నివారణ చట్టంలోని సెక్షన్ 3, 4 కింద కేసు నమోదు చేశారు. పైన పేర్కొన్న సంఘటనలో ముగ్గురు నిందితులపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, వారిని గురువారం గౌరవనీయ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు జ్యుడీషియల్ రిమాండ్ పై జైలుకు పంపారు.

## వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలిపిన దండు సారయ్య



**ఇల్లందు, ఆగస్ట్ 8, ప్రజాజ్యోతి:** పట్టణంలోని మహిళలకు శుక్రవారం శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మహిళా ఎంతో సంతోషంగా వరలక్ష్మి వ్రతం జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారమని తెలిపారు. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య అని, హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైందని పేర్కొన్నారు. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారని, ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారన్నారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారని, ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారని, ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం ఉంటుందన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారిని మొక్కుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా పట్టణ ప్రజలు, సోదరీ, సోదరీమణులకు రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నా చెల్లిల అనుబంధం ... రక్షాబంధనం



**చర్ల , ఆగష్టు 8 (ప్రజా జ్యోతి ):** ఈసృష్టిలో అనంతకోటి విశ్వంలో వెల కట్టలేనిది ఏమైనా ఉన్నది అని అంటే అవి ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, అలాంటి అనుబంధాలలో అన్నా చెల్లెలు అనుబంధం కూడా ఒకటి అన్నా చెల్లెలు అనుబంధానికి కూడా వెలకట్టలేము వారి ఆప్యాయతలకి బేరీజు వేయలేము అటువంటి అద్భుత మైన ఆప్యాయతలు అనుబంధాలు కలిగిన అన్నాచెల్లెళ్ల బంధం ఎన్నో జన్మల పుణ్యం అయితే కానీ అలా ఉండదు . అమ్మలోని సగ భాగంగా అక్కగా చెల్లిగా నాన్నలోని సగభాగాన్ని అన్నలో తమ్ముడిలో చూసుకుని అక్క చెల్లి వారి పట్ల చూపించే ప్రేమా నురాగాలు ఆప్యాయతలు అనిర్వచనీయమైనవి. అన్న చెల్లెలు కళ్ళల్లో ఆనందం చూసినప్పుడు అన్న పడే భావోద్వేగము అన్న కళ్ళల్లో ఆనందం చూసినప్పుడు చెల్లి పడే ఆనందము అన్నాచెల్లెళ్ల అక్కాతమ్ముళ్ల బంధం లోనే తెలుస్తుంది .చిన్నప్పుడు చిన్న చిన్న గొడవలు పడిన పెద్దవారైన వారి చిలిపి అల్లర్లు చిన్న చిన్న అలకలు ఒకరిపై ఒకరు చూపించే అనుబంధానికి చిహ్నాలు వాటికి మాటలు ఉండవు వర్ణించలేము. అన్న ఎక్కడ ఉన్నా సంతోషం కోరుకునే చెల్లెలు చెల్లి ఎక్కడ ఉన్నా ఆనందంగా ఉండాలని కోరుకునే అన్న ఈ ప్రపంచంలో కోట్లలో ఉన్నారు. ఈ బంధాన్నీ చూసినప్పుడల్లా ఒకరి కళ్ళల్లో ఒకరికి ఆనందం సంతోషం వ్యక్తమవుతాయి.ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరి పై మరొకరు చూపించే ప్రేమ వారి మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీక . ఈ అన్నాచెల్లెళ్ల అనుబంధం నాటి శ్రీకృష్ణుడు సుభద్ర దగ్గర నుండి నేటి వరకు కొనసాగుతూ ఉన్నది ఇది ప్రతి ఒక్క అన్నాచెల్లెళ్ల అనుబంధానికి నిదర్శనంగ నిలుస్తున్నది . ఈ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి రోజున రక్షాబంధనం జరుపు కుంటూ ఆనవాయితీ గ చెల్లికి అక్కకి తోడుగా అన్న తమ్ముడు ఉండగా వారి తోడుకై వారిపై ఉండే ఆప్యాయతకు నిదర్శనముగా రాఖీ పండుగ జరుపుకుంటాం .ఈ రాఖీ పండుగ లో అన్నకు రక్షగా చెల్లెలు రాఖీ కడితే చెల్లికి రక్షగా అన్న కాపాడుతూ ఉంటాడు .ఈ అపురూపమైన బంధం శ్రావణ పౌర్ణమి రోజున ప్రతి ఇంటిలోనూ పండుగలా ఆనందం వెల్లి విరుస్తుంది.ఎన్ని జన్మలెత్తినా మనమే అన్నాచెల్లెళ్లుగా అక్కా తమ్ముళ్లుగా పుట్టాలని కోరుకునే వారు కోకొల్లలు ఒక కొమ్మకు పూసిన పువ్వులు లాగా ప్రతి జన్మలోనూ మనమే అన్నాచెల్లెళ్లుగా అక్కా తమ్ముళ్లుగా ఉండాలని కోరుకునేవారు చాలామంది ఉంటారు. చెల్లి గాని అక్క గాని ఎక్కడ ఉన్నా శ్రావణ పౌర్ణమి రోజు అన్నకి తమ్ముడికి రాఖీ కట్టడం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి నిదర్శనం అటువంటి ఆనందమైన ఈ రక్షాబంధనం వారి జీవితాల్లో రక్షగా ఉంటుందని నమ్ముతారు. కానీ నేటి సమాజంలో స్వార్థపు ఆలోచనలతో వారి ఆప్యాయతకు కారు మబ్బులు కమ్ముకుంటున్నాయి వారి అనుబంధాలు విడిపోతున్నాయి వారి మధ్య ఆప్యాయతలు దూరమవుతున్నాయి. ఈ శ్రావణ పౌర్ణమి రోజు అయినా వారి మధ్య ఉన్న అపార్థాలు అపోహలు తొలగిపోయి ఈ ప్రపంచంలో ఉన్న ప్రతి అన్నా ప్రతి చెల్లి సంతోషముగా రక్షాబంధనం జరుపుకోవాలని కోరుకుంటూ ప్రతి ఒక్క అన్న చెల్లికి అక్కా తమ్ముళ్ళకి రాఖీ శుభాకాంక్షలు.

**– టి . రాజేష్ కుమార్**
**చర్ల ,ప్రజా జ్యోతి రిపోర్టర్**

## ఘనంగా రాఖి పండుగ సంబురాలు





**ఇల్లందు, ఆగస్ట్ 8, ప్రజాజ్యోతి :** పట్టణంలోని నెంబర్ 2 బస్తీలో గల మాస్టర్ మైండ్ స్కూల్ లో శుక్రవారం రాఖీ పండుగ సంబురాలను ఘనంగా జరిపారు. విద్యార్థిని విద్యార్థులు రాఖిలు కట్టుకుని మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ రాఖి పండుగ అనేది అన్నచెల్లెళ్ళు, అక్కతమ్ముళ్లు మధ్య వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తుచేసే మధుర బందమే రాఖి పండుగ అన్నారు. అమ్మలోని మొదటి అక్షరం అ ని నాన్న లోని రెండో అక్షరం న్న ని కలిపి దేవుడు ఇచ్చిన బందమే అన్న అని అమ్మ లోని ఆప్యాయతను నాన్న లోని బాధ్యతను తీసుకునే అన్న జీవితాంతం సుఖ సంతోషాలతో జీవించాలని ప్రేమతో సోదరిమణులు రాఖి కడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**పాల్వంచ(రూరల్), ఆగష్టు 08,ప్రజాజ్యోతి :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల తో సమీక్ష సమావేశంలో అంతర్జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం" సందర్భంగా 19 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలు అందరికీ "ఆల్బెండజోల్" టాబ్లెట్ వేయాలని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సూచించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేయడం జరిగింది. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం టాబ్లెట్,2 నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు ఒక టాబ్లెట్ వేయాలని,అన్ని అంగన్వాడి సెంటర్లు,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఈ టాబ్లెట్లు వేయటానికి ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా విద్యార్థులు 11వ తేదీ హాజరు కానట్లయితే వారిని గుర్తించి 18వ తేదీన వారికి టాబ్లెట్ వేయాలని ఒక్క విద్యార్థి కూడా మిస్ కాకుండా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మూర్తి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న,డాక్టర్లు ప్రతాప్,రాజు,కృష్ణకుమారి ఇతర అధికారులు ప్రసాద్, నాగమణి,రామిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఐ గంజి స్వప్నని సన్మానించిన అఖిలభారత యువజన సమైక్య కమిటీ



**భద్రాచలం టౌన్, ఆగష్టు 8(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మంచి డ్యూటీని కనపరుస్తున్న గంజి స్వప్నకి రాష్ట్ర పోలీస్ శాఖ వారిచే మూడు మెడల్స్ తీసుకున్న సందర్భంగా ఏవైఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం చేశారు. వారు మా ట్లాడుతూ భవిష్యత్తు లో ఇంకా మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఉన్నత స్థా యికి ఎదగాలని కోరుకుంటూ, భద్రాచలం లో గంజాయి డ్రగ్స్ బారిన పడ కుండా యువతను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధన పల్లి సతీష్,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కొక్కిరేని అశోక్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నారపొంగు యేసు పాల్గొనారు.

## మార్గదర్శినిలో ఘనంగా రాఖి పండుగ



**ఇల్లందు, ఆగస్ట్ 8, ప్రజాజ్యోతి :** పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో రాఖి పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని నర్సరీ నుంచి పదవ తరగతి వరకు అన్న చెల్లెల ఆత్మీయ త అనురాగాలు వెల్లి విరిసేలా విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థు లు సోదర భావంతో ఆత్మీయ అనురాగాలతో కలిసి మెలిసి ఉండాలని విద్యార్థులందరికీ రాఖి విశిష్టతను తెలియజేసేందుకు రాఖీ వేడుకలు నిర్వహించిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఐక్యతకు నిదర్శనం





**ఇల్లందు, ఆగస్టు 8, ప్రజాజ్యోతి:** ఇంట్లో నిరుపయోగంగా ఉన్న తన బ్యాటరీ సైకిల్ మరొకరికి ఉపయోగపడాలన్న ఉద్దేశంతో తన వద్ద ఉన్న బ్యాటరీ సైకిల్ ని ఇందిరానగర్ కి చెందిన రిజ్వాన సైకిల్ ను 21 పిట్ ఏరియాకు చెందిన మద్దెల నరేష్‌కు, నెహ్రూ నగర్ కు చెందిన రాగ తులసి వద్ద ఉన్న బ్యాటరీ సైకిల్ ను బర్ల పెంట నివాసి అయిన విజయ భాస్కర్ కు అందించి వారి సేవా గుణాన్ని చాటుకున్నారు. ఇది ఇలా ఉండగా ఇల్లెందు సాజన్ మండల టౌన్ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో రాగ పద్మ, మహమ్మద్ ముజాహిద్ వీరి ఇరువురు సహకారంతో సాహితీ కాలేజ్ దగ్గర నివసిస్తున్న నాగ రాజేశ్వరి అనే తోటి వికలాంగురాలికి శుక్రవారం చిల్లర సామాన్లు, బియ్యం, కూరగాయలు, సబ్బులను సాజన్ వికలాంగ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ ఆధ్వర్యంలో రాజేశ్వరి కుటుంబానికి అందజేశారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా వారికి వారే సహకరించుకుంటూ వారి ఐక్యత మరొకరికి ఆదర్శంగా నిలవాలన్న ఉద్దేశంతో దివ్యాంగులు అయిన వీరు వారి వారి అవసరాలను గుర్తించి ఒకరికి ఒకరు చేయుటనందించుకోవడం హర్షించదగ్గ విషయం అభినందించేదగ్గ అంశం. ఈ కార్యక్రమంలో బిఆర్ శీను, సాజన్ వికలాంగ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ను కలిసిన ఆల్ పెన్షనర్లు



**భద్రాచలం, ఆగస్టు 8 ప్రజాజ్యోతి :** భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టను ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్వీ ప్రసాద్ కలిసి పుష్పగుచ్ఛం సబ్ కలెక్టర్ కు ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పరిటాల సుబ్బారావు, రాజబాబు, బన్సీలాల్, విష్ణు, సుబ్రమణ్యం, శివప్రసాద్, మురళీకృష్ణ, రాజు, నర్సింహారావు, నాళం సత్యనారాయణ, పెన్సనర్లు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో ముందస్తు రాఖీ పండుగ





**చర్ల , ఆగష్టు 8(ప్రజా జ్యోతి ) :**చర్ల మండలంలోని తేగడ లో శుక్రవారం శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్లో ముందస్తుగా రాఖీ పండుగను ఘనంగా నిర్వ హించారు. అలాగే రాఖి మేకింగ్ వర్క్ షాప్ నిర్వహించారు ఉపాధ్యాయులు పిల్లలు రాఖీలు తయారు చేశారు. రాఖీలను దారా లతో మాత్రమే కాకుండా ఆకులు పువ్వుల తో కూడా తయారు చేశారు. స్వయంగా వారి చేత్తో తయారు చేయడం వలన వారి ఆశీర్వాదం మరింత ఎక్కువవుతుంది అని, పిల్లలందరికీ రాఖి ఎందుకు జరుపుకోవాలి అని సోదరి భావం పెంపొందించడానికి, ఇంట్లో పుట్టిన వారిని మాత్రమే కాక, వారితో కలిసి పెరిగే తిరిగే చదివే వారి పట్ల కూడా బాధ్యత, గౌరవాన్ని, కరుణని స్కూల్లో చదివే ప్రతి అబ్బాయి అమ్మాయి మనసులో నింపడానికి స్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలానే రాఖీలు తయారు చేయించడం వలన పిల్లల్లో సృజనాత్మక శక్తి మెరుగవుతుందని సంస్థ డైరెక్టర్ లిఖిత తెలియజేశారు. స్కూల్లో ఈ ముందస్తు రాఖీ పండుగను విద్యార్థిని విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఆనందంగా జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ బహుమతులు ఇచ్చి పుచ్చుకుంటూ గేమ్స్ ఆడుకుంటూ హుషారుగా గడిపారు. స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు , తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్లను వినియోగించాలి




**ఇల్లందు టౌన్, ఆగస్టు 8, ప్రజాజ్యోతి :**ప్రతి ఒక్కరూ పబ్లిక్ టాయిలెట్లను వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని జగదాంబ సెంటర్ వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్లను బాటసారులు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో అంటూ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లాల్య, సిబ్బంది పాల్గొన్నారు.

## బత్తులనగర్ లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**బూర్గంపహాడ్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) :**మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ బత్తులనగర్ గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ గుర్రం ఉపేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది నూతన ట్రాన్సా ఫార్మర్ ఏర్పాటు చేశారు. గ్రామంలో 96 కుటుంబాలు ఉండటంతో గతంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఓవరు లోడుతో తరచూ లోవోల్టేజీ, ఫీజులు కాలిపోతుండటంతో సమస్యను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సోందె గోవింద్, లైన్మెన్ శ్రీనివాస్, బసవయ్య, సురేష్, ప్రసాద్, లక్ష్మణరావు, వెంకన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి పై ఫోక్సో కేసు నమోదు చేయాలి

- జి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ



**భద్రాచలం టౌన్, ఆగష్టు 8 (ప్రజాజ్యోతి)**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలో ఏకలవ్య పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని పట్ల కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుకి లైంగిక వేధింపులకు ఉపాధ్యాయుడి పై ఫోక్సో కేసు నమోదు చేయాలి గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణం లోని గోలగట్ట రోడ్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలో ఏకలవ్య పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని పట్ల కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న టీచర్ గత కొంతకాలం నుండి లైంగిక వేధింపులకు గురి చేస్తూ చదువుకు బంగం కలిగిస్తూ వేధిస్తున్నాడని మానసిక ఒత్తిడికి లోనైన విద్యార్థిని తల్లిదండ్రులను ఆశ్రయించడంలో ఈ యొక్క బాగోతం బయటపడిందని అన్నారు. ఏజెన్సీలో నడుస్తున్న గురుకులాలు ఆశ్రమపాఠశాలలు, ఏకలవ్య స్కూల్లో ఆదివాసి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే పిల్లలపట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ లైంగిక వేధింపులకు గురి చేస్తున్న కీచక ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై పొక్స్ కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐటీడీఏ,గురుకులాలు,ఏకలవ్య పాఠశాలను ఆర్ సి ఓ అధికారి నిత్యం సందర్శించి విద్యార్థుల యొక్క బాగోగులు, ఉపాధ్యాయుల యొక్క పనితీరును పరిశీలించాలని పాయం డిమాండ్ చేశారు. గతంలో కూడా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సరైన పౌష్టికాహారం పెట్టకుండా పత్రికా ప్రకటనల ద్వారా బయటకి రావడం మూలంగా ఐటీడీఏ అధికారులు విచారణ చేసి బాధ్యులను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే, కానీ ఇంకో వర్గం విద్యార్థులను రెచ్చగొట్టి విద్యార్థులతో ఉపాధ్యాయులు ధర్నాలు చేపించడం పరిపాటిగా మారిపోయిందని,అలాంటి వారిపై ఐటిడిఏ పిఓ గుర్తించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర. చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్ ఇర్ప.అరుణ్ కుమార్ కోర్స.నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా క్రాంతి విద్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు




**భద్రాచలం టౌన్, ఆగష్టు 8 (ప్రజాజ్యోతి):**భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమతా శ్రీనివాస్ అధ్యక్షతన ఆనందంగా, ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా బాలికలు తమ సహ విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షణ బంధనాన్ని గుర్తుచేస్తూ సోదరత్వాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ మన భారతీయ సాంప్రదాయాలలో రాఖీ పండుగకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఇది సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, భద్రతకు నిదర్శనం అని మన సాంప్రదాయాలలో ఎంతో గొప్పతనం ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సోమరౌత్ శ్రీనివాసరావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు



**పినపాక, ఆగష్టు 08(ప్రజాజ్యోతి) :**పినపాక మండల పరిధిలోని ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ లో ఈనెల 10వ తారీఖున వికలాంగుల మహా గర్జన సభకు ఆటో కార్మికులందరూ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరుగా మంద కృష్ణ మాదిగ దృష్టికి ఆటో డ్రైవర్ సమస్యలు తీసుకెళ్తానని, ఆటో కార్మికులందరూ మణుగూరు సురక్ష బస్టాండు వద్దకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నరైనా ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆటో డ్రైవర్లు అప్పుల పాలు కావడంతోపాటు అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్రెడ్డి ఆటోడ్రైవర్ల సమస్యను పరిషారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి మాలోత్ కవితకు లేదు



**ఇల్లందు, ఆగస్ట్ 8, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ మాజీ యంపి మాలోత్ కవితకు లేదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై బిఆర్ఎస్ పార్టీ, మాజీ ఎంపీ మాలోత్ కవిత వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీల మీద వల్లమాలిన ప్రేమ చూపిస్తున్న మీరు, మీ 10 సంవత్సరాల పాలనలో 35 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు.మేము చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చి ఆ మాటకు కట్టుబడి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేశామని, దానికి సహకరించాల్సింది పోయి మాపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుకూలంగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, ఇతర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టం చేయాలని, తమ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంట్ లో ధర్నా చేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు కాంగ్రెస్ పార్టీ జాతి నేత, రాహుల్ గాంధీ రాలేదని, వారిపై ఇష్టం వచ్చినట్లు బిఆర్ఎస్ మాజీ ఎంపీ కవిత మాట్లాడడం సరైన పద్ధతి కాదని సూచించారు. జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ మరణించగా, వారీ అంతక్రియలకు హాజరైనందున, కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ రాలేకపోయాడని, దీన్ని మాజీ ఎంపీ కవిత రాజకీయం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ చేయడమే కాకుండా దేశవ్యాప్తంగా, ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. మాజీ ఎంపీ కవితకు, బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి, బీసీలపై ప్రేమ ఉంటే కులగణన చేస్తానన్న ప్రధాని మోడీను ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ కవిత గతం ఏంటో తెలుసుకోవాలని,కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కుటుంబం వారి నానమ్మ, తండ్రి నాటి నుండి కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దేశం కోసం పనిచేస్తున్నారని గుర్తు చేశారు. మాజీ ఎంపీ కవిత మీరు, మీ తండ్రి కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం ప్రయత్నించారనే విషయం మర్చిపోయారా అని ఆరోపించారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ పై బిఆర్ఎస్ పార్టీ స్పష్టత ఇవ్వాలని, మరోసారి కాంగ్రెస్ పార్టీపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# ఆదివాసీ దినోత్సవం విజయవంతమయ్యేలా ఐక్య కార్యాచరణ సమితి ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్



**భద్రాచలం, ఆగస్టు 8,ప్రజాజ్యోతి :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో కలెక్టర్, ఐటీడీఏ పీవోతో పాటు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని శనివారం జరిగే ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా ఆదివాసీ ఐక్య కార్యా చరణ సమితి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగ ణంలో పీవో రాహుల్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏపీవో మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లను ఐక్య కార్యాచరణ సమితి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. దినోత్సవ కార్యక్రమానికి వచ్చే అతిథులకు ఇచ్చే ఆతీథ్యంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, వివిధ ఆదివాసీ తెగల గిరిజనులతో ర్యాలీలు, మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించడం, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమాలకు వచ్చే ప్రముఖులతో పాటు ప్రజలకు ఆదివాసీ వంటకాలతో బోజన సౌకర్యం కల్పించాలని సంఘం సభ్యులకు తెలిపారు. వివిధ తెగల సాంప్రదాయానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి కనువిందు చేసి ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రతినిధులు పూనెం కృష్ణ, కుంజా ధర్మ, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవంగా వర లక్ష్మివ్రత పూజలు



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 8,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలో సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రుడు బంగారు కవచాలతో స్వర్ణాలంకృతులుగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉప ఆలయం శ్రీలక్ష్మీతాయారు అమ్మవారికి పంచామృతాలు, వివిధ నదీజలాలతో విశేష అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి ఆలయ ఈవో రమా దేవి కుంకుమపూజలు చేశారు. బేడా మండపం వద్ద అమ్మవారిని తీసుకువెళ్లిన అనంతరం వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. వరలక్ష్మీవ్రతాలు చేసుకున్న మహిళా భక్తులకు అమ్మవారి ప్రతిమ, పసుపు, కుంకుమ, పూలు, జాకెట్టు, ప్రసాదాన్ని అర్చకులు అందజేశారు. వరలక్ష్మీవ్రత వేడుకలో ఈవోతో పాటు మహిళా భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు



**భద్రాచలం, ఆగస్టు 8,ప్రజాజ్యోతి :**అన్నాచెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ అని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం జరగబోయే రాఖీ పండుగను అన్నచెల్లి, అక్క, తమ్ముడు ఘనంగా జరుపుకోవాలని పీవో ముందస్తుగా వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నాకు నీవు...నీకు నేను రక్ష ఇద్దరం కలిసి దేశానికి రక్ష అనే సోదర, సోదరీభావంతో రాఖీపండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు.

## కృషి, పట్టుదల ఉంటే విజయం తథ్యం

- ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఆగస్టు 8,ప్రజాజ్యోతి :**కృషి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైనా విజయం సాధించవచ్చని, సాధించాలని తపన ఉంటే అది తప్పక నెరవేరుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో హన్మకొండలో జరిగిన 34వ సౌత్జోన్ మీట్లో లో రాష్ట్రస్థాయి పోటీల్లో భద్రాచలానికి చెందిన బట్ట ప్రసాద్ కుమార్తె పృద్వీక జావలిన్ త్రోలో రెండవస్థానం, ఎస్.మస్తాన్ కుమార్తె అమిన్ 100 మీటర్ల హ్యాండిల్స్లో రెండవ స్థానం, జావలెన్ త్రోలో రెండవ స్థానం సాధించారన్నారు. వీరికి కోచ్గా ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కోచ్లను, బాలికలను ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని భద్రాచలానికి, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం ఐటీడీఏ పీవోను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మ, పూనెం కృష్ణ, గుండు శరత్, కనితి రాధ, కోడి శ్రీదేవి, మిడియం నాగమణి, కోచ్లు జన్ను, గిరిప్రసాద్ పాల్గొన్నారు.

## రోల్లపాడు కుడి, ఎడమ కాలువలో ఎమ్మెల్యే చోరవతో పూడిక తీసివేత







**టేకులపల్లి,ఆగష్టు08,ప్రజాజ్యోతి:** మండలంలోని రోల్లపాడు కుడి,ఎడమ కాలువలో ఎమ్మెల్యే చోరవత పూడిక మండల కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్ అధ్యర్యంలో శుక్రవారం జెసిబి సహాయంతో 2 కుడి, ఎడమ కాలువలో పూడిక తొలగించారు. గుడికి వల్ల రైతులకు ఇబ్బంది కలగడం వలన, అది తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య రైతుల పొలాలకు నీటి అందించండం కోసం హుటాహుటిన పూడిక పనులును చేసే విధంగా ఎమ్మెల్యే చొరవ చూపారు. అందుకోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య,కోరం సురేందర్ లకు చుట్టుపక్కల గ్రామాల రైతులు ధన్యవాదములు తెలియజేశారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రతాలు



**టేకులపల్లి,ఆగష్టు08,ప్రజాజ్యోతి:** గృహాలకు మామిడి, పూల తోరణాలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు వ్రతాలు వాయినాల మధ్య సౌభాగ్యదాయిని వరలక్ష్మి తల్లీ రావమ్మా మహాలక్ష్మీ రావమ్మా అంటూ మహిళలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం వరలక్ష్మీ శుక్రవార వేడుకను జరుపుకున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు,అమ్మవారి నామస్మరణలు ఆలయాల్లో మారుమోగాయి. ముత్తైదువలు, యువతులను ఆహ్వానించి పసుపు కుంకుమలు,పప్పు బెల్లాలు, ఫల తాంబూలాలు, వస్త్రాలు, వాయినాలుగా ఇచ్చుకున్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు.!

- పట్టించుకోని అధికారులు
- బురదమయంగా రోడ్డు



**టేకులపల్లి,ఆగష్టు08, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలం దాసుతండ పంచాయతీ పరిధిలోని లచ్చతండ గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అవుతోంది. ఎన్నిరోజులైనా అధికారులు పట్టించుకోకపోవడంతో మంచినీ రు వృధా అవుతోంది. దీంతోపాటు అంతర్గత రోడ్లు బురదమయంగా మారి, దోమల అవాసాలుగా మారుతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ సరి చేయాలని అధికారులకు కాలనీ ప్రజలు మొరపెట్టినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈ దారిలో వేళ్ళే వాహనాలు బురద వల్ల స్కిడ్ అవుతున్నాయి. దీంతో స్థానికులు, ప్రయాణికులు భయభ్రాంతులు గురవుతున్నారు. ఒకవైపు మిషన్ భగీరథ నీరు ప్రవహించడం, మరో వైపు వర్షపు నీరు రావడంతో రోడ్డుపై చిన్నపాటి కుంటలను తలపించేలా మురుగునీరు పేరుకుపోతోంది. దీనివల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు పట్టించుకుని భగీరథ లీకేజీల సరిచేయాలని వేడుకుంటున్నారు.

## దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమకై ప్రభుత్వ ఉత్తర్వులపై హర్షం వ్యక్తం



**టేకులపల్లి,ఆగష్టు08,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండల కేంద్రంలో తెలం గాణ దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ లక్ష్మా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం 1హర్షం వ్యక్తం చేసింది అని వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జీ.ఓ.ఎమ్మెస్ నంబర్ 34, 7వ తేదీ న 70 శాతం దివ్యాంగత కలిగిన ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగులు మానసిక దివ్యాం గతా ఉన్న పిల్లల తల్లిదండ్రులు, అలాగే 70% పైగా ధీవ్యాంగత కలిగిన అనాథరిత కుటుంబ సభ్యులకు సంరక్షకులకు ఉన్న ఉద్యోగులకు సాధారణ బదిలీల నుండి మినహాయింపు పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, సంఘ సభ్యులు సంతోషం ప్రకటించారు. ఈ నిర్ణయం దివ్యాంగ ఉద్యోగుల స్థిరతకు తోడ్పడడమే కాకుండా,వారి కుటుంబాల జీవన ప్రమా ణాలను మెరుగు పరచడానికి ఒక చారిత్రాత్మకగా నిలుస్తుంది అని అన్నారు. ఇది దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వము తీసుకున్న గొప్ప నిర్ణయం అన్నారు.తెలంగాణ ప్రభుత్వనికి, శాఖ మంత్రీ అట్లూరి లక్ష్మణ్ రావు కి, చైర్మెన్ వీరయ్య వర్మ కి,రాష్ట్ర సంఘా భాధ్యులు హాబీస్ మియ కి,లక్ష్మయ్య కి, ధన్యవాదాలు దివ్యాంగత ఉద్యోగులు తెలిపారు.